## నాణ్యతా ప్రమాణాలను పాటించండి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కేశంపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, నవంబర్15: రైతులు ధాన్యానికి విక్రయించేందుకు నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులకు సూచించారు. శుక్రవారం కేశంపేటలో కొత్తపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామాల రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు తమ పంటను అమ్ముకోవద్దని సూచించారు. ఈ యేడు సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తున్న విషయాన్ని రైతులు గ్రహించాలని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమవుతాయన్నారు. రైతుల సమస్యలపై సంబంధిత శాఖా అధికారులు స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ**

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 15: షాద్‌నగర్ పట్టణంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు గీతాధామస్‌రెడ్డి దంపతులు చేస్తున్న నిస్వార్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా రాణించాలన్నారు. అనంతరం 132మంది మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, నాయకులు యాదయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం, ముబారక్‌ఖాన్, నర్సింహులు, రమేశ్ పాల్గొన్నారు.



హారతి తీసుకుంటున్న భక్తులు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆలయ నిర్వాహకులు

## మైసిగండి మైసమ్మ తల్లి జాతర ప్రారంభం

**-పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు**

కడ్తాల్, నవంబర్ 15: మైసిగండి మైసమ్మ తల్లి జాతర వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం మొదటి రోజు ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి క్షీరాభిషేకం, కుంభహారతి ఇచ్చారు. తొలి రోజు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి-మాధవి దంపతులు, ఆలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు అమ్మ వారికి క్షీరాభిషేకం చేసి పూజలు చేశారు. అమ్మ వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలీపంతూనాయక్, ఈవో స్నేహలత, ఆలయ వ్యవస్థాపకులు లింగప్ప, సర్వేశ్వర్, గంగాధర్, వెంకటేశ్, జగదీశ్, మిర్యాణం సాంబయ్య కుటుంబ సభ్యులు, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, తహసీల్దార్ జ్యోతి, మాజీ జడ్పీటీసీలు దశరథ్‌నాయక్, విజితారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నర్సింహ, బీచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, నాయకులు భీక్యానాయక్, శ్రీరాములుగౌడ్, అమృనాయక్, లక్ష్మణ్‌నాయక్, రెడ్యా, దాస్లా, యాదగిరి, కృష్ణ, కిషన్, హీరాసింగ్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి

కడ్తాల్, నవంబర్ 15: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో శాంతి నెలకొంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గల పురేంద్రపురిగుట్టపై చేపట్టిన శివాలయం-దత్తాత్రేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకుడు, మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్, మండల శాఖ అధ్యక్షులు నర్సింహ, బీచ్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, లక్ష్మణ్‌నాయక్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, లక్పతినాయక్, శంకర్, సుమన్, హీరాసింగ్, రాందాసు, రామస్వామి పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

మంచాల, నవంబర్ 15: రాష్ట్ర సర్కార్ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నదని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ నుంచి మంజూరైన రూ.3కోట్ల 25లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రామ్‌దాస్, ఎంపీడీవో బాలశంకర్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి, ఉపాధ్యాయులు జహీర్‌ఆజాద్, సీఆర్‌పీ జగదీశ్ పాల్గొన్నారు.

## గురునానక్ అడుగుజాడల్లో నడవాలి



గురునానక్ జయంతి వేడుకలో పాల్గొన్న నాయకులు, సిక్కులు

కడ్తాల్, నవంబర్ 15: సిక్కుల ఆరాధ్యదైవం, గురువు గురునానక్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గురునానక్ జయంతిని సిక్కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన గురునానక్ చిత్రపటానికి, సిక్కులు, నాయకులు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గురునానక్ బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. సమాజానికి ధర్మం, అహింసా మార్గాలను గురునానక్ చూపించారని, ఆయన రాసిన 974 కీర్తనలు సన్మార్గంలో వెళ్లేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, భీక్యానాయక్, బీచ్యానాయక్, వెంకటేశ్, హన్మానాయక్, శంకర్, లక్పతినాయక్, రామకృష్ణ, కిషన్, గురునానక్ భక్త సమాజం సభ్యులు రాందాసు, నరేందర్‌సింగ్, దేవేందర్‌సింగ్, నగేశ్ పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్



ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, నవంబర్ 15: కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. డీఎస్సీ-2024 నియామకాల్లో కడ్తాల్, అన్మాస్‌పల్లి గ్రామాలకు చెందిన గోరేటి జంగయ్య, సిల్వేరు శ్రీరాములు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వారిని ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ సన్మానించారు. వారి వెంట బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లక్ష్మణాచారి, వెంకటేశ్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్, అంజి, మోతీలాల్, పాండు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి సర్కార్ కృషి

**వెలిజర్లలో ఉచిత చేప పిల్లల పంపిణీ**



చెరువులో చేపల పిల్లలను వదులుతున్న మృత్స్యకారులు

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 15 : అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెలిజర్ల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను గ్రామ చెరువులో వదిలారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉచిత చేపలను పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వినోభాబావే జీవితం స్ఫూర్తిదాయకం



వినోభాబావేకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 15: భూదాన యజ్ఞ బోర్డు వ్యవస్థాపకుడు వినోభా బావే జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ నాయకులు అన్నారు. ఆచార్య వినోభాబావే వర్ధంతిని మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు సమీపంలోని రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్3లో నిర్వహించారు. గాంధీజీ మార్గదర్శకంలో అహింసామార్గంలో లక్షల మంది పేదలకు నీడ కల్పించేందుకు, జీవన ఉపాధి కోసం భూస్వాముల నుంచి భూమిని పొంది అర్హులకు అందించిన గొప్ప ఉద్యమకర్త అని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, సైదులు, నర్సింహ, నిరంజన్, యాదగిరి, దేవమ్మ, క్రాంతి, వినోద్, గణేశ్, మోహన్ పాల్గొన్నారు.

# కార్తిక దీపోత్సవం

**శివాలయాల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని శివాలయాల్లో కార్తిక దీపోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

-న్యూస్‌నెట్‌వర్క్ నమస్తేతెలంగాణ



షాద్‌నగర్‌లో..



మొయినాబాద్‌లోని కనకమామాడిలోని సంఘమేశ్వర ఆలయంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



చేవెళ్లలోని శివాలయం వద్ద..



పెద్దఅంబర్‌పేటలోని తట్టిఅన్నారంలో..



షాద్‌నగర్‌లో కార్తిక దీపాలను వెలిగిస్తున్న మహిళలు, యువతులు



యాచారం మండలంలోని మాల్‌లో దీపారాధన చేస్తున్న భక్తులు



మొయినాబాద్‌లోని శివాలయంలో..



చేవెళ్లలోని శివాలయంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న మహిళలు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొయినాబాద్, నవంబర్15: విద్యుత్ సరఫరా నిర్వహణ పనులు చేపట్టనుండటంతో విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం కలుగుతుందని మొయినాబాద్ విద్యుత్ ఏఈ హాము ఒక ప్రకటనలో తెలిపారు. కనకమామిడిలోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొంత నిర్వహణ పనులు చేపట్టనుండటం వలన మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు కనకమామిడి, అప్పారెడ్డిగూడ, సజ్జన్‌పల్లి, చిన్నషాపూర్, పెద్దమంగళారం, ఎల్కగూడ, తోలుకట్టా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

## పెండింగ్ బిల్లులు ఇవ్వండి

మాడ్గుల, నవంబర్ 15 : ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వాలని సుద్దపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటయ్య అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. అప్పులు చేసి గ్రామ అభివృద్ధికి పని చేస్తే బిల్లులు రాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలోని మాజీ వైస్ ఎంపీపీ బీరెల్లి రామస్వామి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 15: మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు పసుమాములలోని సాధన కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు వేయాలని విన్నవించారు. సమస్యలు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారని కాలనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మణెమ్మ రామలింగం, కాలనీ అధ్యక్షుడు సాగర్ల రాజు యాదవ్, ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, సోమయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్, నరసింహారెడ్డి, వెంకటేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌ఎన్‌ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా మాణిక్యరెడ్డి

చేవెళ్లరూరల్, నవంబర్ 15 : హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సామ మాణిక్యరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. వీరి వెంట చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్, శ్రీశైలం, కృష్ణ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత అనంత్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, నవంబర్ 15 : చేవెళ్ల మండల పరిధి మీర్జాగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం ఆలయ నిర్మాణంలో తమవంతు సహకారంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి రూ.51వేలు, స్థానిక నాయకులు కుంచం శ్రీనివాస్ రూ.11వేలు, చేగూరి ప్రవీణ్‌రెడ్డి రూ.21వేలు, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి రూ.11వేల నూట పదహారు, మల్గారి మచ్చేందర్‌రెడ్డి రూ.5వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.



మొయినాబాద్‌లోని చిలుకూరు గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి

## పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే చేయాలి

మొయినాబాద్, నవంబర్ 15 : ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని విద్యా కమిషన్ చైర్మన్ మురళి అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లతో ఆయన మాట్లాడుతూ సర్వే మీద ప్రజలకు ఉన్న అపోహాలను తొలగిస్తూ వారికి సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఎన్యుమరేటర్లు, ఉన్నారు.

**సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీలో కుటుంబ సర్వే శుక్రవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో నిర్వహించారు. ఈ సర్వేను జరుగుతున్న తీరును మున్సిపల్ కమిషనర్ వసంత పర్యవేక్షిస్తూ ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలు చేశారు.

## ఇక్ఫాయ్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

చేవెళ్ల రూరల్, నవంబర్ 15 : శంకర్‌పల్లి మండల పరిధి దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హైయ్యర్ ఎడ్యుకేషన్ విశ్వవిద్యాలయ ప్రాంగణం (ఐబీఎస్)లో ఎన్‌జే యశశ్వీ 13వ స్మారకోపన్యాస కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్‌వీప్రసాద్ కంటి దవాఖాన చైర్మన్ గుల్లపల్లి ఎన్.రావు హాజరయ్యారు. ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయ కులపతి, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డాక్టర్ సి.రంగరాజన్ ఆన్‌లైన్‌లో కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్.రావు మాట్లాడుతూ.. దేశంలోని విద్యారంగానికి ఇక్ఫాయ్ విద్యార్థులు చేసే సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌లో వైద్యరంగానికి సుమారు 2 శాతం కేటాయింపును 5 శాతానికి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. డాక్టర్ సి.రంగరాజన్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సక్రమంగా అమలు జరిగి పేదవారికి సైతం ఫలాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఇక్ఫాయ్ ఫౌండేషన్ సొసైటీ చైర్‌పర్సన్ శోభారాణి యశశ్వీ, ఇక్ఫాయ్ సొసైటీ అధ్యక్షుడు వీఆర్.శంకర, ఇక్ఫాయ్ ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్‌ఎస్.గణేశ్, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు